

రాజేంద్రనగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ తదితరులు



మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేస్తున్న డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్ తదితరులు



బోరబండలో సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో ముద్రించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించిన బీఆర్ఎస్ శ్రేణులు




# దారులన్నీ వరంగల్ వైపే

- వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లేందుకుఏర్పాట్లు పూర్తి
- ప్రధాన కూడళ్లల్లో కటౌట్లు, బ్యానర్లు ఏర్పాటు

మైలార్‌దేవ్‌పల్లి/వ్యవసాయయూనివర్సిటీ/బండ్లగూడ/ఎర్రగడ్డ/శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 26: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రజతోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి సాధించిన తెలంగాణలో బీఆర్ఎస్‌కు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులను మమేకం చేస్తూ వరంగల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నది. రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి నేతృత్వంలో వరంగల్‌లో ప్రతిష్టాత్మకంగా ఈనెల 27న తలపెట్టిన భారీ బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే డివిజన్ల వారీగా భారీ జన సమీకరణకు సన్నాహాలు పూర్తి చేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు సమష్టిగా సభకు తరలివెళ్లేందుకు కలిసికట్టుగా సమీకరణలు చేపట్టారు.

బండ్లగూడ:బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేసేందుకు రాజేంద్రనగర్ బీఆర్ఎస్ శ్రేణులు పెద్దఎత్తున సభకు తరలిరావాలని కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ధర్మ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ పలు బస్తీల్లో జెండాను ఆవిష్కరించారు.




## దొంగతనం కేసులో ఆరుగురి అరెస్ట్

బండ్లగూడ, ఏప్రిల్ 26:బంధువుల ఇంట్లో దొంగతనానికి పాల్పడిన కేసులో ఆరుగురిని రాజేంద్రనగర్ పోలీసులు అరెస్టు చేశారు. రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ చింతమనేని శ్రీనివాస్ తెలిపిన ప్రకారం.. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీఅండ్‌టీ కాలనీలో నివాసం ఉండే మహ్మద్ షాకిర్ అలీ ఇంట్లో ఈనెల 21వ తేదీన కొందరు కారులో వచ్చి ఇంట్లో వారిని బెదిరించి నగలు, నగదు ఎత్తుకెళ్లారు. షాకిర్ అలీ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపటారు. మైలార్దేవ్పల్లికి చెందిన జబీర్, కార్వాన్‌కు చెందిన మహ్మద్ అఖిల్, హిమాయత్‌నగర్‌కు చెందిన మహ్మద్ ఫసీదిన్, వడ్డేపల్లికి చెందిన సోహెల్ షా ఖాన్, మహ్మద్ అబ్దుల్, కాలా పత్తరకు చెందిన మహ్మద్ షబ్బీర్‌లను అదుపులోకి తీసుకొని విచారించారు. షాకిర్ అలీ అతడి భార్య తలుపులు తీయగా.. బెదిరించి ఆరు తులాల బంగారం, రూ.20వేల నగదులు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనలో 6 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

మణికొండ, ఏప్రిల్ 26: పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు ఉచితంగా చదువుకునేందుకు అవకాశం ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేశ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గోపాల్‌నాయక్ అధ్యక్షతన నార్సింగిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీహాల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటప్ప, సభ్యులు జగన్నాథశర్మ, రఘుపాల్, ఎన్.సుగంధ, జి.భగవంత్‌రాజ్, నర్సింహులుగౌడ్, రాము లు, రాములయ్య, ఎండీ మాజీద్, వి.హనుమంతు తదితరులు పాల్గొన్నారు.







## పేద విద్యార్థుల విద్యకు కృషి

పేదరికంతో బాధపడుతున్న చిన్నారుల విద్య కోసం కృషి చేస్తున్న హైవిజన్ ఫౌండేషన్ శనివారం బంజారాహిల్స్ లోని పార్క్ హయత్ హోటల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలీవుడ్ హీరోయిన్ దియా మీర్జా, మాజీ విశ్వ సుందరి సుస్మితా సేన్, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు. సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి నిర్వాహకులు వివరించారు. *– బంజారాహిల్స్*



## రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు

### డిప్యూటీ కమిషనర్ రవికుమార్

బండ్లగూడ, ఏప్రిల్ 26: రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ పరిధిలోని దుకాణాదారులు రోడ్లపై చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఎస్ఎఫ్ఏలను ఆదేశించారు. శనివారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఆయన ఎస్ఎఫ్ఐలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రతి దుకాణాదారుడు రెండు చెత్త డబ్బాలను వాడాలన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా చెత్త డబ్బాలను ఉపయోగించాలన్నారు. ఒకవేళ ఏ దుకాణాదారుడైన రోడ్లపై చెత్తను వేస్తే రూ.1000 నుంచి రూ.5000 వరకు జరిమానాలను విధించాలని సూచించారు. రెండోసారి అదే తప్పు చేస్తే రెట్టింపులో జరిమానాలను విధించాలని, దుకాణాదారుడి లైసెన్స్‌ను రద్దు చేయాలని తెలిపారు. వీటిపై వార్డులను తిరిగి దుకాణదారులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

## ద్విచక్రవాహనం దహనం

బండ్లగూడ: తన కుటుంబంలో జరుగుతున్న గొడవలలో బామ్మర్దులు జోక్యం చేసుకుంటున్నారని, వారిపై కోపంతో ద్విచక్ర వాహనాన్ని దహనం చేసిన ఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. సులేమాన్ నగర్‌కు చెందిన అబ్దుల్ ఖాదర్ కుటుంబ కలహాలతో భార్యతో గత రాత్రి గొడవపడ్డాడు. ఖాదర్ బామ్మర్దులు జోక్యం చేసుకొని సర్ది చెప్పారు. కోపంతో ఊగిపోయిన అబ్దుల్ ఖాదర్ బామ్మర్దులపై దాడికి ప్రయత్నించాడు. ఇంటి బయట ఉన్న ద్విచక్ర వాహనానికి నిప్పంటించాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేపడుతున్నారు.



బంజారాహిల్స్‌లోని హోటల్ తాజ్‌కృష్ణలో మైన్ ఎన్ యువర్స్ వెడ్డింగ్ జువెల్లరీ లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో సందడి చేస్తున్న తారలు, మోడల్స్




## గిరిజన ఉద్యోగులకు అన్యాయం

### తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య నాయక్

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 26: పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ రూల్స్ ప్రకారం దక్కాల్సిన పదోన్నతుల్లో గిరిజన ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్ శనివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రమేశ్ రెడ్డి, 70ఏళ్లు దాటిన స్థానికేతరుడు ఆర్.సీ.కుమార్‌ను ఔట్ సోర్సింగ్ విధానంలో ఫైనాన్స్ అడ్వైజర్‌గా నియమించి నెలకు రూ.2.50 లక్షల జీతం చెల్లిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులు, ఇంజినీర్లు ఉన్నప్పటికీ వారి సేవలను ఉపయోగించుకోకుండా వేరే రాష్ట్రానికి చెందిన వ్యక్తిని ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ఇటీవల ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించాలని ఇచ్చిన ఉత్తర్వులను సైతం లెక్క చేయకుండా తొలగించినట్లు చూపి లోపాయికారి ఒప్పందంతో ఆర్.సి.కుమార్‌ను కొనసాగిస్తున్న అవసరం రమేశ్‌రెడ్డికి ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీకి చెందిన మరో ఉద్యోగిని లీగల్ అడ్వైజర్ గా నియమించి నెలకు రూ.1.50 లక్షల జీతం చెల్లిస్తున్నారని ఆరోపించారు. వారిని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించి, వారి స్థానంలో ప్రమోషన్ ప్రకారం అర్హులను భర్తీ చేయాలని కోరారు.

## ఘనంగా నార్మ్ స్నాతకోత్సవం

వ్యవసాయ యూనివర్సిటీ (హైదరాబాద్) ఏప్రిల్ 26: జాతీయ వ్యవసాయ పరిశోధన నిర్వహణ సంస్థ ఐసీఏఆర్ (నార్మ్) రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఆడిటోరియంలో (పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్మెంట్ అగ్రి-బిజినెస్ మేనేజ్మెంట్) 5వ స్నాతకోత్సవ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. 2021 నుంచి 2023 బ్యాచ్‌లకు చెందిన సుమారు 176 మంది విద్యార్థులకు డిప్లొమాలు ప్రదానం చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీత డా.ఆర్.ఎస్.పరోడా, పీజేటీఏయూ-ఉపకులపతి జానయ్య, సీఈఓ-క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్, గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్, డా. మంగిలాల్ జాట్ , కార్యదర్శి ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ హాజరయ్యారు.

## ఉగ్రవాదుల పిరికిపంద చర్యలపై ఖండన



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నేత మహేశ్ యాదవ్



ఉగ్ర దాడికి నిరసనగా బోరబండలో ర్యాలీ

హిమాయత్‌నగర్/మైలార్‌దేవ్‌పల్లి/ఎర్రగడ్డ/ఖైరతాబాద్, ఏప్రిల్ 26: జమ్ముకశ్మీర్ పహల్గామ్‌లో పర్యాటకులపై టెర్రరిస్టులు చేసిన దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ శివసేన పార్టీ రాష్ట్ర అధ్య క్షుడు సింకారు శివాజీ అన్నారు. శనివారం హిమాయత్‌నగర్‌లో,అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలో కొవ్వొత్తుల ర్యాలీ, నిరసన ప్రదర్శన నిర్వహించారు. అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీశంకర్, బోరబండలో బీఆర్ఎస్ యువ నాయకుడు సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో శాంతిర్యాలీ నిర్వహించారు.



సీపీఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న చాడ వెంకట్ రెడ్డి తదితరులు



హైదర్‌గూడలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న ప్రతినిధులు, ప్రజలు